సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



మసీదుబండలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఆర్‌ఓ, జెడ్సీ స్నేహ,మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్, ఏఆర్‌ఓ స్నేహ శబరీష్, మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పోలింగ్ కేంద్రంగా గుర్తించిన మసీదుబండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వారు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 348, 349, 350, 351, 352, 358 నంబర్లతో కూడిన పోలింగ్ కేంద్రాలను అక్కడ కల్పించిన సౌకర్యాలను, పరిసరాలను పరిశీలించారు.

బసవేశ్వరుడి బోధనలు స్ఫూర్తిదాయకం..

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



బసవేశ్వరుడి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, నాయకులు

పటాన్‌చెరు: సమాజంలో అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మ బసవేశ్వరుడని, ఆయన బోధనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బసవేశ్వరుడి జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీ జాతీయ రహదారి పక్కన ఉన్న బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలోనే కుల, మత, వర్ణ వివక్ష లేని సమాజం కోసం అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి, అన్ని మతాలు ఒక్కటేనని, మనుషులందరూ సమానమేనని చాటి చెప్పిన గొప్ప అభ్యుదయవాది బసవేశ్వరుడని కొనియాడారు కార్యక్రమాల్లో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, పొగాకు బసవేశ్వర్, పరమేష్ యాదవ్,అఫ్జల్, జగదీశ్వర్, వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

చందానగర్ హుడాకాలనీలో..



హాఫీజ్‌పేట్: మహాత్మా బసవేశ్వరుడి జయంతి వేడుకలు శుక్రవారం చందానగర్ హుడాకాలనీలో శేరిలింగంపల్లి వీరశైవ లింగాయత్ సభ్యుడు, తెలంగాణ హాకీ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వరుడి అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు, రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు శివశంకర్, మల్లిఖార్జునశర్మ, శివకుమార్, రవి అప్ప, ఉమేష్ మధు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్



జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ కార్యాలయంలో సెక్టోరల్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శశాంక్, చిత్రంలో జెడ్సీ, ఏఆర్‌ఓ స్నేహ

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి ప్రాంతంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ సూచించారు. శుక్రవారం శేరిలింగపల్లి జోనల్ కమిషనర్ ఏఆర్‌ఓ స్నేహతో కలిసి ఆయన సెక్టోరల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి సమస్యలు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

వెస్ట్ జోనల్ కార్యాలయంలో..

ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు శేరిలింగంపల్లి ఏఆర్‌ఓ, వెస్ట్ జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ పేర్కొన్నారు. శుక్రవారం వెస్ట్ జోనల్ కార్యాలయంలో మాదాపూర్ డీసీపీ వినీత్‌తో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో భాగమైన శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం రాష్ట్రంలోనే అతి పెద్దదని 7.58 లక్షల మంది ఓటర్లు, 633 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాన్ని 57 సెక్టార్లుగా విభజించి సెక్టార్ ఆఫీసర్లను నియమించామని, పేర్కొన్నారు. 14 లొకేషన్లలో 57 సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయని ,11 శాతం రిజర్వ్ పోలింగ్ స్టాఫ్‌ను అందుబాటులో ఉంచామని చెప్పారు. 13వ తేదీ రాత్రి నుంచి ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరుస్తామని పేర్కొన్నారు. ఓటు హక్కు వినియోగంపై 65 సమావేశాలు నిర్వహించినట్లు ఆమె వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు 4116 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 3400 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. హోమ్ ఓటింగ్‌లో 222 మంది ఉండగా 203 మంది ఓటు వేశారన్నారు. ఎన్నికలకు సంబంధించి 21 ఫిర్యాదులు రాగా అన్నింటిని పరిష్కరించామని చెప్పారు. 633 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కెమెరాలు, 153 లోకేషన్లలో అవుట్ సైడ్ కెమెరాలను అమర్చామన్నారు. ఇప్పటి వరకు రూ.2.06 కోట్ల నగదు, రూ.7.5 కోట్ల విలువ చేసే 19.5 కిలోల బంగారం, రూ.35 లక్షల విలువ చేసే మద్యం, డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని వివరించారు. అనంతరం మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ 282 మందిని బైండోవర్ చేశామని, 219 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 114 కేసులు నమోదు కాగా 30 మద్యం కేసులున్నాయని చెప్పారు. నాలుగు చెక్‌పోస్టులు, 57 ఎఫ్ఎస్‌టీ బృందాలు, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, గుజరాత్ ఆర్మ్‌డ్ ఫోర్స్‌తో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. 12 సాయంత్రం 6 గంటల తరువాత ప్రచారం చేయవద్దని, 144 సెక్షన్ అమలులో ఉందని చెప్పారు. స్థానికేతరులు హోటల్స్ వదలి వెళ్లిపోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల లోపు పోలింగ్ సిబ్బంది మాత్రమే ఉంటారని తెలిపారు. 200 మీటర్ల లోపు అనుమతించిన వారు లోపలికి రావాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధుల్లో 550 మంది పోలీసులు ఉంటారని, ఏదైనా సమస్య తలెత్తితే డయల్ 100కు కాల్ చేయాలని ఆయన సూచించారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా డీఈఓ సుశీంద్రరావు, వెస్ట్ జోనల్ డిప్యూటీ కమిషనర్ వేణు గోపాల్‌రెడ్డి, డీసీపీలు రంజిత్‌రెడ్డి, వంశీకృష్ణ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

'మనూ'లో ఇంగ్లిష్ కోర్సులో మెరిట్ ప్రాతిపదికన ప్రవేశాలు జూన్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి

రాయదుర్గం: మనూ విశ్వవిద్యాలయంలోని ఇంగ్లిష్ విభాగంలో మెరిట్ ప్రాతిపదికన ఇంగ్లిష్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులను కోరుతున్నామని 'మనూ' ఆంగ్ల విభాగం హెడ్ ప్రొఫెసర్ కొత్తచెరువు నాగేంద్ర శుక్రవారం తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించడానికి జూన్ 30 ఆఖరు అని తెలిపారు. ఎంఏ ఇంగ్లిష్ విభాగం గచ్చిబౌలిలోని 'మనూ' ప్రధాన క్యాంపస్‌లో 60 సీట్లు, లక్నో క్యాంపస్‌లో 30 సీట్లు, శ్రీనగర్ క్యాంపస్‌లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయన్నారు. వివరాలకు యూనివర్శిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

హెచ్‌సీయూ ప్రొ.గీతకు ప్రతిష్టాత్మక అవార్డు



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ గీతకు వీసెన్ ఫెల్డ్ అవార్డు–2025 లభించింది. ఈ అవార్డు అందుకున్న మొదటి భారతీయురాలు ఆమె.హెచ్‌సీయూలోని స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ గీతా వేముగంటిని అసోసియేషన్ ఫర్ రీసెర్చ్ ఇన్ విజన్ అండ్ ఆప్తాల్మాలజీ(ఏఆర్‌వీఓ) యొక్క ప్రతిష్టాత్మక వీసెన్ ఫెల్డ్ అవార్డు–2025 కు ఎంపిక చేశారు. ఆమె నేత్ర వైద్య రంగంలో సహకారం, పరిశోధన, అంకితభావానికి ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

కాంగ్రెస్ పార్టీకి సీపీఎం మద్దతు

శేరిలింగంపల్లి: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఎం మద్దతు ఇస్తోందని, చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డిని గెలిపించాలని సీపీఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి సి.శోభన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాటైందని, అందులో భాగంగానే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు.అధిక ధరలతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. సీపీఎం శేరిలింగంపల్లి నియోజకవర్గ కమిటీ సభ్యులు మాణిక్యం, కె.కృష్ణ, రవి, కృష్ణారెడ్డి, వరుణ్ ఉన్నారు.

ఆలయ వార్షికోత్సవం



పూజలో పాల్గొన్న భక్తులు

రాయదుర్గం: గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో అఖండ దీపారాధనతో ఆరంభించారు. అనంతరం మండపారాధన, వాస్తు, క్షేత్రపాలక సర్వతోభద్ర మండలపూజ, ప్రధాన కలశస్థాపన, ధ్వజారోహణ, యాగశాల ప్రవేశం అగ్నిప్రతిష్టాపన, గణపతి, నవగ్రహ హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాల అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఏర్పాట్లను ఆయల మేనేజింగ్ ట్రస్టీ వాసిరెడ్డి పార్వతి, నిర్వాహకులు పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారు, స్వామివార్లను దర్శించుకున్నారు.

నేడు పటాన్‌చెరుకు సీఎం రేవంత్‌రెడ్డి



కార్నర్ మీటింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న కాట శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు

- ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా రోడ్ షో, కార్నర్ మీటింగ్
- అంబేడ్కర్ విగ్రహం వద్ద వేదికను పరిశీలించిన నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్
- భారీగా తరలిరావాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు

పటాన్‌చెరు టౌన్: నేడు పటాన్‌చెరుకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్నారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా పట్టణంలో రోడ్ షో నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. సీఎం రోడ్ షోను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్ షో రూట్ మ్యాప్‌తో పాటు అంబేద్కర్ విగ్రహం వద్ద వేదికను పరిశీలించారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ... నీలం మధు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నర్సాపూర్‌లో జరిగిన జన జాతర సభకు తరలివచ్చిన ప్రజలే అందుకు నిదర్శమన్నారు. రోడ్ షోకు నియోజకవర్గ ప్రజలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఏపీ ప్రజలందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

మియాపూర్: హైదరాబాద్‌లో నివాసముంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏపీ వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి నరేంద్రరెడ్డి (నాగిరెడ్డి) ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ వైఎస్‌ఆర్‌సీపీ అధికారంలోకి రానుందని, వైఎస్ జగన్ రెండోసారి సీఎం కాబోతున్నారని అన్నారు. ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలందరూ మరోసారి వైసీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని తెలిపారు.

ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

మియాపూర్: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి వి. జగదీశ్వర్‌గౌడ్ పిలుపునిచ్చారు. మియాపూర్‌లోని నరేన్ గార్డెన్‌లో శుక్రవారం ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి సీతారంజిత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు కాల్వ సుజాతతో కలిసి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ... హస్తం గుర్తుకు ఓటువేసి రంజిత్ రెడ్డిని గెలిపించుకుని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సండే ఈవినింగ్ టాక్

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ఆదివారం సండే ఈవినింగ్ టాక్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని పురస్కరించుకొని 'అన్ కండిషనల్ లవ్ అండ్ కేర్– ఎకనాలెడ్జింగ్ ఎవరీడేస్ హీరోస్' అనే అంశంపై సీనియర్ రాజయోగ టీచర్, ఫెసిలిటేటర్, మోటివేషనల్ స్పీకర్ హైదరాబాద్‌కు చెందిన సిస్టర్ బీకే శీలా ప్రత్యేక ఉపన్యాసం చేస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 040–23001234లో సంప్రదించవచ్చు.

ఓటు హక్కు.. మన హక్కు



గచ్చిబౌలి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు ..మన హక్కు అంటూ.. రాయదుర్గం పోలీసులు శుక్రవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. మణికొండలోని మర్రిచెట్టు నుంచి రాయదుర్గం వరకు సీఆర్‌పీఎఫ్ బలగాలతో కలిసి కవాతు నిర్వహిస్తూ శాంతి భద్రతలపై ప్రజల్లో అవగాహన కల్పించామని రాయదుర్గం సీఐ సీహెచ్ వెంకన్న తెలిపారు.

చందానగర్‌లో ..

హాఫీజ్‌పేట్: ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వియోగించుకోవాలంటూ చందానగర్‌లో వివిధ కాలనీలు, బస్తీలలో పోలీసులు శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ పాలవెల్లి మాట్లాడుతూ సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, మాదాపూర్ డీసీపీ, మియాపూర్ ఏసీపీల ఆదేశాల మేరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామన్నారు. ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఫ్రెండ్స్ కాలనీ, అర్జున్ రెడ్డి కాలనీ, సురక్ష కాలనీ, రెడ్డి కాలనీ, వేముకుంట తదితర ప్రాంతాలలో మార్చ్ నిర్వహించారు.

మాదాపూర్‌లో..

మాదాపూర్: మాదాపూర్ పోలీసులు శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కవాతు సిద్దిఖ్‌నగర్ నుంచి ప్రారంభమై మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్ల మీదుగా నిర్వహించారు. మాదాపూర్ ఏసీపీ నర్సింహారావు, సీఐ గడ్డం మల్లేష్, డీఐ, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెచ్‌సీలు, పీసీలు, డబ్ల్యూపీసీలు, హెచ్‌జీలతో పాటు గుజరాత్ సాయుధ దళాలు పాల్గొన్నాయి.

బీఆర్‌ఎస్ ప్రచారం ముమ్మరం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

శేరిలింగంపల్లి/రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. శుక్రవారం నల్లగండ్లలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి పార్టీ కరపత్రాలను అందించి బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని కోరారు. అంతముందు గోపన్‌పల్లితండాలోని గిరిజనుల ఆరాధ్య దైవాలను దర్శించుకొని ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండే నాయకత్వాన్ని బలపర్చడానికి బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని కోరారు.

మాదాపూర్: బీఆర్‌ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. మాదాపూర్‌లోని అయ్యప్పసొసైటీ కాలనీ వాసులతో శుక్రవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలను అమలు చేయడంలేదని ప్రజలకు వివరించాలన్నారు. ఇక బీజేపీ ఆధ్వర్యంలో సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యులపై గుది బండ మోపిందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, వార్డు మెంబర్లు, ఏరియా కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తారానగర్‌లోని మసీద్ వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

శేరిలింగంపల్లిలో..

శేరిలింగంపల్లి: ముస్లిం మైనార్టీల అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పెద్ద పీట వేశారని, ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ కోరారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్, లింగంపల్లిలలోని మసీదుల వద్ద ముస్లింలను కలిసి బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

16 నుంచి హైలైఫ్ ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నటీమణులు ప్రీతి, ప్రియాంక, స్రవంతి తదితరులు

బంజారాహిల్స్: హైలైఫ్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ ఈ నెల 16, 17, 18 తేదీల్లో హెచ్ఐసీసీ నోవాటెల్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన సన్నాహక కార్యక్రమం శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెం.10లో జరిగింది. కార్యక్రమంలో పలువురు నటులు ప్రియాంక, ప్రీతి, స్రవంతితో పాటు మోడల్స్ పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... క్రియేటివ్ ఫ్యాషన్ వేర్‌తో పాటు బ్రైడల్‌వేర్, డిజైనర్ వేర్, విభిన్న రకాల జ్యువెలరీని ఈ ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

ఎంసీపీఐయూ ప్రచారం

మియాపూర్: కంప్యూటర్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని చేవెళ్ల పార్లమెంట్ ఎంసీపీఐయూ అభ్యర్థి వనం సుధాకర్ అభ్యర్థించారు. శుక్రవారం మియాపూర్‌లోని పలు కాలనీలలో బహుజన్ లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన ఎంసీపీఐయూ అభ్యర్థి వనం సుధాకర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంసీపీఐయూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సమావేశం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డు షోను విజయవంతం చేయాలని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రామచంద్రాపురం పట్టణంలోని సితార హోటల్‌లో నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం పటాన్‌చెరులో నిర్వహించే రోడ్డుషోలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటున్నారని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

65 లీటర్ల మద్యం పట్టివేత

పటాన్‌చెరు టౌన్: బెల్ట్‌షాప్‌లపై దాడులు నిర్వహించి మద్యంను పట్టుకున్న సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్ఐ మల్లయ్య కథనం ప్రకారం...అమీన్‌పూర్ పరిధిలోని బీరంగూడ మంజీరానగర్‌కు చెందిన వెంకన్న, పటేల్‌గూడ లక్ష్మీనగర్‌కు చెందిన వీరేంద్రబాబు ఇరువురు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని శుక్రవారం సమాచారం రావడంతో ఎస్ఐ, సిబ్బందితో కలిసి దాడులు చేశారు.ఈ దాడుల్లో రెండు చోట్ల 65 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నారు. మద్యం విక్రయిస్తున్న వెంకన్న, వీరేంద్రబాబులపై కేసు నమోదు చేశారు.

రోడ్లపైనే చెట్లకొమ్మలు..



చందానగర్ గంగారంలో మంజీరా రోడ్డుపై చెట్లకొమ్మలు



చందానగర్ హుడా కాలనీలో..



చందానగర్ పీజేఆర్ స్టేడియం ఎదురు రోడ్డులో..

హాఫీజ్‌పేట్: ఇటీవల ఈదురు గాలులు, భారీ వర్షానికి చందానగర్‌లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. మూడు రోజులు గడుస్తున్నా విరిగిన చెట్ల కొమ్మలు తొలగించకపోవడంతో వాహనాల రాకపోకలకు అడ్డుగా మారాయి. చందానగర్, హాఫీజ్‌పేట్ డివిజన్ల పరిధిలోని హుడాకాలనీ, గంగారం గ్రామం, మంజీరారోడ్డులలో విరిగినపడ్డ చెట్లు, కొమ్మలు పడి ఉన్నాయి. రోజు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న మంజీరా రోడ్డులో ఒకవైపు గుంతలు, మరోపక్క చెట్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

విద్యుత్ సమస్యలు

గాలి వానకు విద్యుత్ తీగలు, స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ అధికారులు రెండురోజుల నుంచి మరమ్మతులు చేస్తున్నప్పటికీ శుక్రవారం నాటికి కూడా విద్యుత్ సమస్యలు వస్తున్నాయి. పలు కాలనీలలో సింగిల్ ఫేజ్ కరెంటు వస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలకు కండువా కప్పుతున్న జైపాల్

శేరిలింగంపల్లి: కాంగ్రెస్ పార్టీలోకి చేరికల జోరు చూస్తే మరోసారి విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లిలోని పాపిరెడ్డికాలనీలో శుక్రవారం దుర్గామాత టెంపుల్ వద్ద కాంగ్రెస్ నాయకులు జైపాల్, రవీందర్, అందెల కుమార్ యాదవ్, జహంగీర్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు భారీగా పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలను చూసి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే భారీ మెజార్టీతో చేవెళ్లలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్న నమ్మకం పెరిగిందన్నారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఇంటర్ విద్యార్థి అదృశ్యమైన సంఘటన రామచంద్రాపురం పట్టణంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... రామచంద్రాపురం బొంబాయి కాలనీకి చెందిన సాయి ధనుష్ రెడ్డి మదీనాగూడలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయ్యాడు. తిరిగి పరీక్షలు రాసేందుకు కళాశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నాడు. ఎప్పటి లాగానే గురువారం ఉదయం కళాశాలకు వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. 11గంటల సమయంలో కళాశాల నుంచి సిబ్బంది ఫోన్ చేసి సాయిధనుష్ రాలేదని సమాచారం ఇచ్చారు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో అతని ఆచూకీ కోసం స్నేహితులు, బంధువులు, చుట్టు పక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో శుక్రవారం అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



మసీదుబండలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఆర్‌ఓ, జెడ్సీ స్నేహ,మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్, ఏఆర్‌ఓ స్నేహ శబరీష్, మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పోలింగ్ కేంద్రంగా గుర్తించిన మసీదుబండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వారు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 348, 349, 350, 351, 352, 358 నంబర్లతో కూడిన పోలింగ్ కేంద్రాలను అక్కడ కల్పించిన సౌకర్యాలను, పరిసరాలను పరిశీలించారు.

బసవేశ్వరుడి బోధనలు స్ఫూర్తిదాయకం..

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



బసవేశ్వరుడి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, నాయకులు

పటాన్‌చెరు: సమాజంలో అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మ బసవేశ్వరుడని, ఆయన బోధనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బసవేశ్వరుడి జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీ జాతీయ రహదారి పక్కన ఉన్న బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలోనే కుల, మత, వర్ణ వివక్ష లేని సమాజం కోసం అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి, అన్ని మతాలు ఒక్కటేనని, మనుషులందరూ సమానమేనని చాటి చెప్పిన గొప్ప అభ్యుదయవాది బసవేశ్వరుడని కొనియాడారు కార్యక్రమాల్లో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, పాగాకు బసవేశ్వర్, పరమేష్ యాదవ్,అఫ్జల్, జగదీశ్వర్, వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

చందానగర్ హుడాకాలనీలో..



హఫీజ్‌పేట్: మహాత్మా బసవేశ్వరుడి జయంతి వేడుకలు శుక్రవారం చందానగర్ హుడాకాలనీలో శేరిలింగంపల్లి వీరశైవ లింగాయత్ సభ్యుడు, తెలంగాణ హాకీ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వరుడి అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు, రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు శివశంకర్, మల్లిఖార్జునశర్మ, శివకుమార్, రవి అప్ప, ఉమేష్ మధు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పటాన్‌చెరుకు సీఎం రేవంత్‌రెడ్డి



కార్నర్ మీటింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న కాట శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు

- ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా రోడ్ షో, కార్నర్ మీటింగ్
- అంబేడ్కర్ విగ్రహం వద్ద వేదికను పరిశీలించిన నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్
- భారీగా తరలిరావాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు

పటాన్‌చెరు టౌన్: నేడు పటాన్‌చెరుకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్నారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా పట్టణంలో రోడ్ షో నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. సీఎం రోడ్ షోను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్ షో రూట్ మ్యాప్‌తో పాటు అంబేద్కర్ విగ్రహం వద్ద వేదికను పరిశీలించారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ... నీలం మధు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నర్సాపూర్‌లో జరిగిన జన జాతర సభకు తరలివచ్చిన ప్రజలే అందుకు నిదర్శమన్నారు. రోడ్ షోకు నియోజకవర్గ ప్రజలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

65 లీటర్ల మద్యం పట్టివేత

పటాన్‌చెరు టౌన్: బెల్ట్‌షాప్‌లపై దాడులు నిర్వహించి మద్యంను పట్టుకున్న సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్‌ఐ మల్లయ్య కథనం ప్రకారం...అమీన్‌పూర్ పరిధిలోని బీరంగూడ మంజీరానగర్‌కు చెందిన వెంకన్న, పటేల్‌గూడ లక్ష్మీనగర్‌కు చెందిన వీరేంద్రబాబు ఇరువురు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని శుక్రవారం సమాచారం రావడంతో ఎస్‌ఐ, సిబ్బందితో కలిసి దాడులు చేశారు.ఈ దాడుల్లో రెండు చోట్ల 65 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నారు. మద్యం విక్రయిస్తున్న వెంకన్న, వీరేంద్రబాబులపై కేసు నమోదు చేశారు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్



జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ కార్యాలయంలో సెక్టోరల్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శశాంక్, చిత్రంలో జెడ్సీ, ఏఆర్‌ఓ స్నేహ

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి ప్రాంతంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ సూచించారు. శుక్రవారం శేరిలింగపల్లి జోనల్ కమిషనర్ ఏఆర్‌ఓ స్నేహతో కలిసి ఆయన సెక్టోరల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి సమస్యలు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

వెస్ట్ జోనల్ కార్యాలయంలో..

ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు శేరిలింగంపల్లి ఏఆర్‌ఓ, వెస్ట్ జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ పేర్కొన్నారు. శుక్రవారం వెస్ట్ జోనల్ కార్యాలయంలో మాదాపూర్ డీసీపీ వినీత్‌తో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో భాగమైన శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం రాష్ట్రంలోనే అతి పెద్దదని 7.58 లక్షల మంది ఓటర్లు, 633 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాన్ని 57 సెక్టార్లుగా విభజించి సెక్టార్ ఆఫీసర్లను నియమించామని, పేర్కొన్నారు. 14 లొకేషన్లలో 57 సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయని ,11 శాతం రిజర్వ్ పోలింగ్ స్టాఫ్‌ను అందుబాటులో ఉంచామని చెప్పారు. 13వ తేదీ రాత్రి నుంచి ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరుస్తామని పేర్కొన్నారు. ఓటు హక్కు వినియోగంపై 65 సమావేశాలు నిర్వహించినట్లు ఆమె వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు 4116 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 3400 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. హోమ్ ఓటింగ్‌లో 222 మంది ఉండగా 203 మంది ఓటు వేశారన్నారు. ఎన్నికలకు సంబంధించి 21 ఫిర్యాదులు రాగా అన్నింటిని పరిష్కరించామని చెప్పారు. 633 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కెమెరాలు, 153 లోకేషన్లలో అవుట్ సైడ్ కెమెరాలను అమర్చామన్నారు. ఇప్పటి వరకు రూ.2.06 కోట్ల నగదు, రూ.7.5 కోట్ల విలువ చేసే 19.5 కిలోల బంగారం, రూ.35 లక్షల విలువ చేసే మద్యం, డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని వివరించారు. అనంతరం మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ 282 మందిని బైండోవర్ చేశామని, 219 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 114 కేసులు నమోదు కాగా 30 మద్యం కేసులున్నాయని చెప్పారు. నాలుగు చెక్‌పోస్టులు, 57 ఎఫ్‌ఎస్‌టీ బృందాలు, సీఐఎస్‌ఎఫ్, సీఆర్‌పీఎఫ్, గుజరాత్ ఆర్మ్‌డ్ ఫోర్స్‌తో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. 12 సాయంత్రం 6 గంటల తరువాత ప్రచారం చేయవద్దని, 144 సెక్షన్ అమలులో ఉందని చెప్పారు. స్థానికేతరులు హోటల్స్ వదలి వెళ్లిపోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల లోపు పోలింగ్ సిబ్బంది మాత్రమే ఉంటారని తెలిపారు. 200 మీటర్ల లోపు అనుమతించిన వారు లోపలికి రావాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధుల్లో 550 మంది పోలీసులు ఉంటారని, ఏదైనా సమస్య తలెత్తితే డయల్ 100కు కాల్ చేయాలని ఆయన సూచించారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా డీఈఓ సుశీంద్రరావు, వెస్ట్ జోనల్ డిప్యూటీ కమిషనర్ వేణు గోపాల్‌రెడ్డి, డీసీపీలు రంజిత్‌రెడ్డి, వంశీకృష్ణ పాల్గొన్నారు.

ఏపీ ప్రజలందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

మియాపూర్: హైదరాబాద్‌లో నివాసముంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏపీ వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి నరేంద్రరెడ్డి (నాగిరెడ్డి) ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ వైఎస్‌ఆర్‌సీపీ అధికారంలోకి రానుందని, వైఎస్ జగన్ రెండోసారి సీఎం కాబోతున్నారని అన్నారు. ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలందరూ మరోసారి వైసీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని తెలిపారు.

ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

మియాపూర్: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి వి. జగదీశ్వర్‌గౌడ్ పిలుపునిచ్చారు. మియాపూర్‌లోని నరేన్ గార్డెన్‌లో శుక్రవారం ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి సీతారంజిత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు కాల్వ సుజాతతో కలిసి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ... హస్తం గుర్తుకు ఓటువేసి రంజిత్ రెడ్డిని గెలిపించుకుని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సండే ఈవినింగ్ టాక్

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ఆదివారం సండే ఈవినింగ్ టాక్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని పురస్కరించుకొని 'అన్ కండిషనల్ లవ్ అండ్ కేర్- ఎకనాలెడ్జింగ్ ఎవరీడేస్ హీరోస్' అనే అంశంపై సీనియర్ రాజయోగ టీచర్, ఫెసిలిటేటర్, మోటివేషనల్ స్పీకర్ హైదరాబాద్‌కు చెందిన సిస్టర్ బీకే శీలా ప్రత్యేక ఉపన్యాసం చేస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 040-23001234లో సంప్రదించవచ్చు.

ఓటు హక్కు.. మన హక్కు



గచ్చిబౌలి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు ..మన హక్కు అంటూ.. రాయదుర్గం పోలీసులు శుక్రవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. మణికొండలోని మర్రిచెట్టు నుంచి రాయదుర్గం వరకు సీఆర్‌పీఎఫ్ బలగాలతో కలిసి కవాతు నిర్వహిస్తూ శాంతి భద్రతలపై ప్రజల్లో అవగాహన కల్పించామని రాయదుర్గం సీఐ సీహెచ్ వెంకన్న తెలిపారు.

చందానగర్‌లో ..

హఫీజ్‌పేట్: ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వియోగించుకోవాలంటూ చందానగర్‌లో వివిధ కాలనీలు, బస్తీలలో పోలీసులు శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ పాలవెల్లి మాట్లాడుతూ సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, మాదాపూర్ డీసీపీ, మియాపూర్ ఏసీపీల ఆదేశాల మేరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామన్నారు. ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఫ్రెండ్స్ కాలనీ, అర్జున్ రెడ్డి కాలనీ, సురక్ష కాలనీ, రెడ్డి కాలనీ, వేముకుంట తదితర ప్రాంతాలలో మార్చ్ నిర్వహించారు.

మాదాపూర్‌లో..

మాదాపూర్: మాదాపూర్ పోలీసులు శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కవాతు సిద్దిఖ్‌నగర్ నుంచి ప్రారంభమై మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్ల మీదుగా నిర్వహించారు. మాదాపూర్ ఏసీపీ నర్సింహారావు, సీఐ గడ్డం మల్లేష్, డీఐ, ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, హెచ్‌సీలు, పీసీలు, డబ్ల్యూపీసీలు, హెచ్‌జీలతో పాటు గుజరాత్ సాయుధ దళాలు పాల్గొన్నాయి.

బీఆర్‌ఎస్ ప్రచారం ముమ్మరం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

శేరిలింగంపల్లి/రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. శుక్రవారం నల్లగండ్లలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి పార్టీ కరపత్రాలను అందించి బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని కోరారు. అంతముందు గోపన్‌పల్లితండాలోని గిరిజనుల ఆరాధ్య దైవాలను దర్శించుకొని ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండే నాయకత్వాన్ని బలపర్చడానికి బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని కోరారు.

మాదాపూర్: బీఆర్‌ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. మాదాపూర్‌లోని అయ్యప్పసొసైటీ కాలనీ వాసులతో శుక్రవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలను అమలు చేయడంలేదని ప్రజలకు వివరించాలన్నారు. ఇక బీజేపీ ఆధ్వర్యంలో సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యులపై గుది బండ మోపిందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, వార్డు మెంబర్లు, ఏరియా కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తారానగర్‌లోని మసీద్ వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

శేరిలింగంపల్లిలో..

శేరిలింగంపల్లి: ముస్లిం మైనార్టీల అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పెద్ద పీట వేశారని, ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ కోరారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్, లింగంపల్లిలలోని మసీదుల వద్ద ముస్లింలను కలిసి బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలకు కండువా కప్పుతున్న జైపాల్

శేరిలింగంపల్లి: కాంగ్రెస్ పార్టీలోకి చేరికల జోరు చూస్తే మరోసారి విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లిలోని పాపిరెడ్డికాలనీలో శుక్రవారం దుర్గామాత టెంపుల్ వద్ద కాంగ్రెస్ నాయకులు జైపాల్, రవీందర్, అందెల కుమార్ యాదవ్, జహంగీర్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు భారీగా పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలను చూసి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే భారీ మెజార్టీతో చేవెళ్లలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్న నమ్మకం పెరిగిందన్నారు.

రోడ్లపైనే చెట్లకొమ్మలు..



చందానగర్ గంగారంలో మంజీరా రోడ్డుపై చెట్లకొమ్మలు



చందానగర్ హుడా కాలనీలో..



చందానగర్ పీజేఆర్ స్టేడియం ఎదురు రోడ్డులో..

హఫీజ్‌పేట్: ఇటీవల ఈదురు గాలులు, భారీ వర్షానికి చందానగర్‌లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. మూడు రోజులు గడుస్తున్నా విరిగిన చెట్ల కొమ్మలు తొలగించకపోవడంతో వాహనాల రాకపోకలకు అడ్డుగా మారాయి. చందానగర్, హఫీజ్‌పేట్ డివిజన్ల పరిధిలోని హుడాకాలనీ, గంగారం గ్రామం, మంజీరారోడ్డులలో విరిగినపడ్డ చెట్లు, కొమ్మలు పడి ఉన్నాయి. రోజు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న మంజీరా రోడ్డులో ఒకవైపు గుంతలు, మరోపక్క చెట్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

విద్యుత్ సమస్యలు

గాలి వానకు విద్యుత్ తీగలు, స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ అధికారులు రెండురోజుల నుంచి మరమ్మతులు చేస్తున్నప్పటికీ శుక్రవారం నాటికి కూడా విద్యుత్ సమస్యలు వస్తున్నాయి. పలు కాలనీలలో సింగిల్ ఫేజ్ కరెంటు వస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

'మనూ'లో ఇంగ్లిష్ కోర్సుల్లో మెరిట్ ప్రాతిపదికన ప్రవేశాలు
జూన్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి

రాయదుర్గం: మనూ విశ్వవిద్యాలయంలోని ఇంగ్లిష్ విభాగంలో మెరిట్ ప్రాతిపదికన ఇంగ్లిష్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను కోరుతున్నామని 'మనూ' ఆంగ్ల విభాగం హెడ్ ప్రొఫెసర్ కొత్తచెరువు నాగేంద్ర శుక్రవారం తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించడానికి జూన్ 30 ఆఖరు అని తెలిపారు. ఎంఏ ఇంగ్లిష్ విభాగం గచ్చిబౌలిలోని 'మనూ' ప్రధాన క్యాంపస్‌లో 60 సీట్లు, లక్నో క్యాంపస్‌లో 30 సీట్లు, శ్రీనగర్ క్యాంపస్‌లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయన్నారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

హెచ్‌సీయూ ప్రొ.గీతకు ప్రతిష్టాత్మక అవార్డు



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ గీతకు వీసెన్ ఫెల్డ్ అవార్డు-2025 లభించింది. ఈ అవార్డు అందుకున్న మొదటి భారతీయురాలు ఆమె.హెచ్‌సీయూలోని స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ గీతా వేముగంటిని అసోసియేషన్ ఫర్ రీసెర్చ్ ఇన్ విజన్ అండ్ ఆప్తాల్మాలజీ(ఏఆర్‌వీఓ) యొక్క ప్రతిష్టాత్మక వీసెన్ ఫెల్డ్ అవార్డు-2025 కు ఎంపిక చేశారు. ఆమె నేత్ర వైద్య రంగంలో సహకారం, పరిశోధన, అంకితభావానికి ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

కాంగ్రెస్ పార్టీకి సీపీఎం మద్దతు

శేరిలింగంపల్లి: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఎం మద్దతు ఇస్తోందని, చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డిని గెలిపించాలని సీపీఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి సి.శోభన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాటైందని, అందులో భాగంగానే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు.అధిక ధరలతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. సీపీఎం శేరిలింగంపల్లి నియోజకవర్గ కమిటీ సభ్యులు మాణిక్యం, కె.కృష్ణ, రవి, కృష్ణారెడ్డి, వరుణ్ ఉన్నారు.

ఆలయ వార్షికోత్సవం



పూజలో పాల్గొన్న భక్తులు

రాయదుర్గం: గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో అఖండ దీపారాధనతో ఆరంభించారు. అనంతరం మండపారాధన, వాస్తు, క్షేత్రపాలక సర్వతోభద్ర మండలపూజ, ప్రధాన కలశస్థాపన, ధ్వజారోహణ, యాగశాల ప్రవేశం అగ్నిప్రతిష్టాపన, గణపతి, నవగ్రహ హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాల అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఏర్పాట్లను ఆయల మేనేజింగ్ ట్రస్టీ వాసిరెడ్డి పార్వతి, నిర్వాహకులు పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారు, స్వామివార్లను దర్శించుకున్నారు.

16 నుంచి హైలైఫ్ ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నటీమణులు ప్రీతి, ప్రియాంక, స్రవంతి తదితరులు

బంజారాహిల్స్: హైలైఫ్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ ఈ నెల 16, 17, 18 తేదీల్లో హెచ్ఐసీసీ నోవాటెల్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన సన్నాహక కార్యక్రమం శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెం.10లో జరిగింది. కార్యక్రమంలో పలువురు నటులు ప్రియాంక, ప్రీతి, స్రవంతితో పాటు మోడల్స్ పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... క్రియేటివ్ ఫ్యాషన్ వేర్‌తో పాటు బ్రైడల్‌వేర్, డిజైనర్ వేర్, విభిన్న రకాల జ్యువెలరీని ఈ ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

ఎంసీపీఐయూ ప్రచారం

మియాపూర్: కంప్యూటర్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని చేవెళ్ల పార్లమెంట్ ఎంసీపీఐయూ అభ్యర్థి వనం సుధాకర్ అభ్యర్థించారు. శుక్రవారం మియాపూర్‌లోని పలు కాలనీలలో బహుజన్ లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన ఎంసీపీఐయూ అభ్యర్థి వనం సుధాకర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంసీపీఐయూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సమావేశం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డు షోను విజయవంతం చేయాలని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రామచంద్రాపురం పట్టణంలోని సితార హోటల్‌లో నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం పటాన్‌చెరులో నిర్వహించే రోడ్డుషోలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటున్నారని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఇంటర్ విద్యార్థి అదృశ్యమైన సంఘటన రామచంద్రాపురం పట్టణంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... రామచంద్రాపురం బొంబాయి కాలనీకి చెందిన సాయి ధనుష్ రెడ్డి మదీనాగూడలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయ్యాడు. తిరిగి పరీక్షలు రాసేందుకు కళాశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నాడు. ఎప్పటిలాగానే గురువారం ఉదయం కళాశాలకు వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. 11గంటల సమయంలో కళాశాల నుంచి సిబ్బంది ఫోన్ చేసి సాయిధనుష్ రాలేదని సమాచారం ఇచ్చారు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో అతని ఆచూకీ కోసం స్నేహితులు, బంధువులు, చుట్టు పక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో శుక్రవారం అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.